RNI-TELTEL/2017/72695

28 అక్టోబర్ 2022

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :240

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను....

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

8142325167

## రిషి శౌనక్‌కు ప్రధాని మోడీ ఫోన్

- ట్రేడ్ డీల్‌పై కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ,** : బ్రిటన్ ప్రధానిగా రిషి శౌనక్ బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారి ఫోన్ చేసి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు. ముందుగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారత్- యూకేల మధ్య స్వేచ్ఛా- వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)ను త్వరలో ముగించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించినట్లు ట్వీట్ చేశారు. 'ఈ రోజు రిషి శౌనక్‌తో మాట్లాడటం ఆనందంగా ఉంది. యూకే పీఎంగా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలియజేశా. ఇరు దేశాల సమగ్ర, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తాం. సమగ్ర, సమతుల్య ఎఫ్‌టీఏను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు అంగీకరించాం' అని ట్విటర్ వేదికగా మోదీ తెలిపారు. మోడీ ఫోన్ చేసిన అనంతరం బ్రిటన్ ప్రధాని రిషి శౌనక్ కృతజ్ఞతలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు. ప్రధాని మోడీని

వివరాలు2లో..

## నేడు యాదగిరి గుట్టకు బండి సంజయ్



మునుగోడు ప్రచారంలో ఉన్న బండి సంజయ్ రేపు (అక్టోబర్ 28) యాదగిరి గుట్టకు వెళ్లనున్నట్లు బీజేపీ నాయకులు ప్రకటించారు. ఉదయం 9 గంటలకు మునుగోడు నియోజవర్గంలోని మర్రిగూడెం నుంచి బండి సంజయ్ యాదగిరి గుట్టకు వెళ్తారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తన ప్రమేయం లేదని సీఎం కేసీఆర్ ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ కుట్రలు పన్నిందని టీఆర్ఎస్ నేతలు ఆరోపించడాన్ని బీజేపీ నేతలు సీరియస్ గా తీసుకున్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామా అంతా సీఎం కేసీఆర్ కనుసన్నల్లలోనే జరిగిందని టీఆర్ఎస్ పై ఎదురు దాడికి దిగారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో గానీ లేకుంటే సీబీఐతో గానీ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్

వివరాలు2లో..

## టీఆర్ఎస్, బీజేపీ కలిసి డ్రామాలాడుతున్నయ్



హైదరాబాద్ కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తాలిబన్ ప్రభుత్వం నడుస్తోందని వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. ప్రజా ప్రస్థాన యాత్రలో భాగంగా ఖానాపూర్ లో పర్యటిస్తున్న షర్మిల.. కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఒక్క మాటైనా నిలబెట్టుకున్నారా అని ప్రశ్నించారు. ఖానాపూర్ లో 50 వేల ఎకరాల పోడు భూములకు వైఎస్ఆర్ పట్టాలు కల్పించారని గుర్తు చేశారు. కేసీఆర్ ఒక్క ఎకరం పోడు భూమికి కూడా పట్టాలు కల్పించకపోగా.. ఉన్న భూములను లాక్కున్నారని మండిపడ్డారు. పోడు భూముల గురించి ప్రశ్నించినందుకు మహిళలు అని కూడా చూడకుండా ఆదివాసీ బిడ్డలను జైలులో పెట్టించారని కేసీఆర్ పై ఫైర్ అయ్యారు. ఇది రౌడీల రాజ్యం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో రోడ్లు, బ్రిడ్జిలు వేసింది.. విద్యా వైద్య రంగాలను అభివృద్ధి చేసింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.

ఎమ్మెల్యే రేఖా నాయక్ కమీషన్లు వసూలు

వివరాలు2లో..

## టీఆర్ఎస్ నేతలెవరూ మీడియాతో మాట్లాడొద్దు

- ఎమ్మెల్యేల కొనుగోలు అంశంపై పార్టీ నేతలకు కేటీఆర్ సూచన
- కేసు ప్రాథమిక దశలో ఉందని వివరణ
- దొరికిన దొంగలు నోటికొచ్చినట్టు మొరుగుతూనే ఉంటారని వ్యాఖ్య



ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున మీడియా ముందు ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. అడ్డంగా దొరికిన దొంగలు నోటికొచ్చినట్లు మొరుగుతూనే ఉంటారని, వీటిని ఏమాత్రం పట్టించుకోవాల్సిన అవసరం లేదని తన ట్వీట్ ద్వారా నేతలు, కార్యకర్తలకు సూచించారు. ఇక.. మునుగోడు బై పోల్? వేళ రాష్ట్ర రాజకీయాల్లో హైడ్రామాకు తెరలేచింది. హైదరాబాద్? శివారులోని ఫామ్?హౌజ్?లో తమను కొనేందుకు బేరసారాలు జరుగుతున్నట్లు నలుగురు టీఆర్ఎస్? ఎమ్మెల్యేలు టీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు పైలట్ రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్ రెడ్డి , రేగా కాంతారావు

వివరాలు2లో..

## మునుగోడు ప్రజల తీర్పు చరిత్రలో నిలిచిపోవాలి



**నల్గొండ జిలా** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. చండూరు మండలం కొండాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించిన మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి .. తన రాజీనామా దెబ్బకి ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, ఎమ్మెల్యేలు, టీఆర్ఎస్ సీనియర్ నేతలందరూ మునుగోడుకు క్యూ కట్టారని చెప్పారు. తనపై మునుగోడు ప్రజలకు ఎనలేని ప్రేమ ఉందని..అందుకే 2018లో గెలిపించారని గుర్తు చేశారు. మునుగోడు ప్రజలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీలో ప్రభుత్వంపై తీవ్రంగా పోరాటం చేశానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ అధికారం, డబ్బునే నమ్ముకున్నారని..తాను మాత్రం ప్రజలనే నమ్ముకున్నానని

వివరాలు2లో..

## ఎమ్మెల్యేల కొనుగోలు ఆరోపణలపై హైకోర్టుకు బీజేపీ



:టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు ఆరోపణలపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలంటూ రాష్ట్ర బీజేపీ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించాలని పిటిషన్ లో కోరారు. కోర్టు పర్యవేక్షణలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పోలీసుల వ్యవహార శైలిపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మునుగోడు ఉప

వివరాలు2లో..

## కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారు



**హైదరాబాద్** టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుక్కుంటోంది అంటూ సీఎం కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారని ఈటల రాజేందర్ ఆరోపించారు. అసలు రాజకీయ నాయకులను కొనుగోలు చేసే సంస్కృతిని తీసుకువచ్చింది కేసీఆరేనని ఆయన విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు లేకుండా చేసింది ఆ పెద్ద మనిషే అంటూ కేసీఆర్ పై ఈటల నిప్పులు చెరిగారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలు

వివరాలు2లో..

## టీఆర్ఎస్, బీజేపీలు వ్యాపార సంస్థలుగా మారాయి

- తెలంగాణలో సాగుతున్న భారత్ జోడో యాత్ర
- రాహుల్ తో కలిసి నడుస్తున్న రేవంత్ రెడ్డి
- తెలంగాణలో సాగుతున్న పాలనపై రాహుల్ కు వివరణ

వివరాలు2లో..



## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను త్వరలో స్వాధీనం చేసుకుంటాం



పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాక్?కు గట్టి హెచ్చరికలు పంపారు. పీఓకేలో అనేక అరాచకాలు జరుగుతున్నాయని..వీటిపై పాక్ తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు. అంతేకాదు..త్వరలోనే పాక్ ఆక్రమిత కాశ్మీర్?ను స్వాధీనం చేసుకుంటామని రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు. 75వ ఇన్ ఫాంట్రీ డే కార్యక్రమంలో భాగంగా శ్రీనగర్‌లో నిర్వహించిన శౌర్యదివాస్?లో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజల బాధలు బాధిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ మానవహక్కుల కోసం పోరాడుతున్నట్లు చెప్పుకుంటోందని...కానీ పీవోకేలో మాత్రం ప్రజల హక్కులను కాలరాస్తోందని రాజ్ నాథ్ సింగ్ మండిపడ్డారు. పీవోకేలో ప్రజలు అనేక బాధలు పడుతున్నారని

వివరాలు2లో..

## ఎన్నికలు వచ్చినప్పుడే కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకొస్తరు



ఎన్నికలు వచ్చినప్పుడే సీఎం కేసీఆర్ కు ప్రజలు గుర్తుకొస్తారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

మునుగోడు ఉప ఎన్నికలో భాగంగా గురువారం కిషన్ రెడ్డి గుండ్లోరిగూడెంలో రాజగోపాల్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు తప్ప మామూలు సందర్భాల్లో కేసీఆర్ ఫాంహౌజ్ నుంచి బయటకి రారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పలపాలు అయ్యిందని చెప్పారు. అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు దాటుతున్నా ప్రజలకు కేసీఆర్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. రోడ్లు,

వివరాలు2లో..

# ఎమ్మెల్యేల కొనుగోలు
# ఆరోపణలపై హైకోర్టుకు బీజేపీ

-మొదటి పేజి తరువాయి

ఎన్నికలో గెలవడానికి కేసీఆర్ అండ్ టీం ఆడిన డ్రామా ఫెయిల్ అయిందని.. హైడ్రామా వ్యవహారానికి సంబంధించి కొత్త కొత్త వీడియోలు, ఆడియోలను తయారు చేస్తున్నారని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. టీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలపై హైకోర్టును ఆశ్రయించడంతో పాటు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని మునుగోడులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ ప్రకటన చేసిన కాసేపటికే పార్టీ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు.

**హై డ్రామాపై బీజేపీ సీరియస్**

టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు హైడ్రామాను బీజేపీ సీరియస్ గా తీసుకుంది. నిజానిజాలు తేల్చేందుకు దేనికైనా సిద్ధమని.. ఇదంతా సీఎం కేసీఆర్ ఆడిస్తున్న డ్రామా అంటూ బీజేపీ నేతలు ఇప్పటికే తీవ్రంగా స్పందించారు. ఇదే సమయంలో.. హైకోర్ట్ లో రిట్ పిటిషన్ వేసిన బీజేపీ.. తమ పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా.. వ్యవహరిస్తున్నారని పిటిషన్ లో పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే టీఆర్ఎస్ ఈ విధంగా కుట్ర చేసిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పిటిషన్ లో ఆరోపించారు. పిటిషన్ లో రాష్ట్రం హోం సెక్రటరీ, డీజీపీ, సైబరాబాద్ సీపీ, రాజేంద్రనగర్ ఏసీపీ, మొయినాబాద్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్, కేంద్ర హోంశాఖ, సీబీఐ, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు. బీజేపీ పిటిషన్ పై రేపు హైకోర్ట్ విచారించనుంది.

# రిషి శౌనక్‌కు ప్రధాని మోడీ ఫోన్

-మొదటి పేజి తరువాయి

ట్యాగ్ చేశారు. 'నేను కొత్త బాధ్యతలు చేపట్టిన క్రమంలో విలువైన సూచనలు అందించిన ప్రధాని మోదీకి నా కృతజ్ఞతలు. యూకే, భారత్ మధ్య చాలా సంబంధాలున్నాయి. రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాలు సాధించే విజయాలను చూడాలని ఆసక్తిగా ఉన్నాను. భద్రత, రక్షణ, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తాం' అని ట్వీట్ చేశారు రిషి. మరోవైపు బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ క్లేవర్లీ శుక్రవారం భారత్‌కు రానున్నారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నారు.

# టీఆర్ఎస్, బీజేపీ కలిసి డ్రామాలాడుతున్నయ్

-మొదటి పేజి తరువాయి

చేస్తోందిస్థానిక ఎమ్మెల్యే రేఖా నాయక్ పై షర్మిల విరుచుకుపడ్డారు. ఖానాపూర్ కు ఏం చేసిందో చెప్పాలని రేఖా నాయక్ ను నిలదీశారు. ఎమ్మెల్యే రేఖా నాయక్ కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి దాంట్లో ఆమె దందాలకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలకు రావాల్సిన డబ్బుతో ఎమ్మెల్యే రేఖా నాయక్ రైస్ మిల్లులు నిర్మించుకున్నారని అన్నారు. ఎమ్మెల్యేకు కమిషన్లు ఇవ్వలేక కాంట్రాక్టర్లు పారిపోయారని చెప్పారు.

డబ్బు సంపాదనే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తుండ్రు

డబ్బులు సంపాదించుకోవాలనే సింగిల్ ఎజెండాతో టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. మొయినాబాద్ ఫాంహౌజ్ ఉదంతంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎందుకు అరెస్ట్ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని షర్మిల ప్రశ్నించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అమాయకులైతే సీబీఐ ఎంక్వైరీ ఎందుకు వేయడం లేదని కేసీఆర్ను ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో తమ పాత్ర లేకుంటే సీబీఐతో ఎందుకు విచారణ జరిపించడం లేదని బీజేపీని నిలదీశారు. టీఆర్ఎస్, బీజేపీ కలిసి డ్రామాలాడుతున్నాయని షర్మిల ఆరోపించారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను త్వరలో స్వాధీనం చేసుకుంటాం

-మొదటి పేజి తరువాయి

చెప్పారు. త్వరలో వారి బాధలను తొలగిస్తామన్నారు. మోడీ నాయకత్వంలో 370 అర్టికల్?ను రద్దు చేశామని గుర్తు చేశారు. దీని వల్ల జమ్మూ కశ్మీర్ ప్రజలు స్వేచ్ఛాయుత జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రప్రాంతాలుగా మారిన తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు. త్వరలో ఈ అభివృద్ధి ప్రయాణం గిల్గిట్, బాల్టిస్థాన్?కు చేరుకుంటుందన్నారు. ఇన్ ఫాంట్రీ డే...స్వాతంత్ర్య సమయంలో పాక్ సైన్యం కశ్మీర్ పై దాడి చేసింది. 1947 అక్టోబర్ 27న పాక్ దాడిని భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దీనిని పురస్కరించుకుని భారత ఆర్మీ ప్రతీ ఏడాది అక్టోబర్ 27న ఇన్ ఫాంట్రీ డేను జరుపుకుంటోంది. దీనిలో భాగంగా పాకిస్తాన్ సైన్యం దాడిలో అమరులైన భారతీయ పదాతిదళ సైనికులను గౌరవించడం, నివాళులర్పించడం కోసం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 న పదాతిదళ దినోత్సవాన్ని జరుపుతున్నారు. పాక్ ఎందుకు దాడి చేసింది...?దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన కొద్దిరోజుల తర్వాత జమ్మూ కశ్మీర్ భారతదేశంలో భాగమైంది. 1947 అక్టోబర్ 26న శ్రీనగర్ మహారాజ్ హరి సింగ్ దేశంలో జమ్మూకశ్మీర్ ను విలీనం చేసేందుకు సంతకం చేశారు. ఆ తర్వాత జమ్మూకాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమైంది. అయితే దీన్ని తట్టుకోని పాకిస్థాన్.. తర్వాతి రోజే...జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో కశ్మీర్?పై దాడికి పాల్పడి.. కొంత భాగాన్ని ఆక్రమించుకుంది. పాక్ దాడిని భారత ఆర్మీ విజయవంతంగా తిప్పికొట్టింది. ధైర్యంగా పోరాడినా... చాలా మంది భారత ఆర్మీ అధికారులు అమరులయ్యారు.

# కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారు

-మొదటి పేజి తరువాయి

, ఎమ్మెల్సీలను డబ్బులు పెట్టి కొన్నారని ఆయన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ను నిండా ముంచేశారని మండిపడ్డారు. తెలంగాణలో 20 ఏళ్లు పాలించిన తెలుగుదేశం పార్టీని కూడా.. కనుమరుగు లేకుండా చేసింది కేసీఆరేనని ఈటల ఆరోపించారు. కేసీఆర్, పీకేలు కలిస్తే ప్రజలను గోల్ మాల్ చేస్తారని ముందుగానే అనుకున్నామని.. అనుకున్నట్లే జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు. హుజురాబాద్ ఉపఎన్నిక సమయంలో తనను ఓడించేందుకు కుట్ర రాజకీయాలు చేశారని ఈటల గుర్తు చేశారు. అక్కడి ప్రజలకు మద్యం పోయించారని.. దళితబంధు పేరుతో ఒక్కో కుటుంబానికి 10 లక్షలు చొప్పున పంచిపెట్టారని అన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా హుజురాబాద్ ప్రజలు ధర్మాన్నే గెలిపించారని ఈటల తెలిపారు. ప్రజల కోసం పోరాడే సీపీఐ, సీపీఎం పార్టీల గొంతు నొక్కేశారని ఆరోపించారు. హుజురాబాద్ లో చేసినట్లు.. ఇప్పుడు మునుగోడులో కూడా కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. మునుగోడు ప్రజలు ధర్మాన్నే గెలిపిస్తారని ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు.

# బీజేపీ కుట్రపూరిత పనులు మానుకోవాలి

భారతీయ జనతా పార్టీ చేస్తున్న కుట్రపూరిత పనులు మానుకోవాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం

శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ సూచనల మేరకు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి బిజెపి ప్రలోభ పెడుతున్న దానికి వ్యతిరేకంగా వివేకానంద నగర్ కమాన్ దగ్గర ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రానికి నిధులు ఇవ్వటానికి నిధుల కొరత అంటారు కానీ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. వందల కోట్లు పెట్టి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి చూస్తున్నారు తప్ప మన రాష్ట్రాన్ని నిధులు ఇచ్చి డెవలప్మెంట్ చేయాలని బిజెపి ప్రభుత్వానికి లేదని అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టి బిజెపి ప్రభుత్వం రావాలని బిజెపి నాయకులు చేస్తున్న స్వార్థ బుద్ధి కోసం కేసులు మాఫీ చేయించుకోవడానికి కాంట్రాక్టుల కోసం బిజెపిలో చేరుతున్నారని విమర్శించారు. ఉదాహరణగా రాజగోపాల్ రెడ్డి 18 వేల కోట్లు కాంట్రాక్టు తీసుకొని బిజెపిలో చేరారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎలాంటి ప్రలోభాలకు



లొంగకుండా ప్రజల దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, రామచంద్ర రావు, బాబురావు, మోజస్, భద్రయ్య, లింగయ్య, ఆంజనేయులు, లక్ష్మయ్య, మునీశ్వరరావు, ప్రవీణ్, రాము, విద్యాసాగర్, చంద్రమోహన్ సాగర్, శ్రీను సాగర్, లక్ష్మణ్, అనిల్, జివన్ రెడ్డి, బొబ్బిలి రమణారెడ్డి, అల్లం మహేష్, జగదీష్, సంతోష్, అల్వాల గిరిబాబు, పోతరాజు, బాబు, శ్రావణ రెడ్డి, మాధవి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్, బీజేపీలు వ్యాపార సంస్థలుగా మారాయి

-మొదటి పేజి తరువాయి

టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు నాణేనికి బొమ్మ బొరుసు లాంటివని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజకీయాలను ధన ప్రమేయం చేశాయని ఆయన వ్యాఖ్యానించారు. ఇవాళ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నారాయణపేట్ జిల్లాలోని మక్తల్ నుంచి మరికల్ వరకు కొనసాగింది. ఈ యాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలించారు. ఈ సందర్భంగా జోడో యాత్రకు రోజురోజుకి మద్దతు పెరుగుతోందని రాహుల్ గాంధీ అన్నారు. అత్యంత అవినీతి ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని ఆయన ఆరోపించారు. మియాపూర్ స్కాం, కాళేశ్వరం ప్రాజెక్టులే ఇందుకు నిదర్శనమని చెప్పారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యాపార సంస్థలుగా కొనసాగుతున్నాయని రాహుల్ వ్యాఖ్యానించారు.

**దేశంలో నిరుద్యోగ సమస్య**

మోడీ ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు, జీఎస్టీ, నల్ల చట్టాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రాహుల్ అన్నారు. మోడీ ప్రభుత్వం కారణంగా దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకి పెరుగుతోందని ఆవేదన చెందారు. పెట్రోల్, డిజీల్, గ్యాస్ ధరలు ప్రజలకు భారంగా మారాయని కేంద్రం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసమే భారత్ జోడో యాత్ర చేస్త్తుమని చెప్పారు. 3వేల 500 కిలో మీటర్లు నడవటం అంత ఆషామాషీ విషయం కాదన్నారు. మీ శక్తిని ధారపోసి నాతో అడుగేస్తుంటే.. కష్టం తెలియటం లేదని చెప్పిన ఆయన జోడో యాత్రకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికలు వచ్చినప్పుడే కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకొస్తరు


-మొదటి పేజి తరువాయి

జీపీ భవనాలు, ఇండ్లు, ఉద్యోగాలు లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. మునుగోడు నియోజవర్గంలో మొత్తం ఎన్ని గ్రామాల్లో రోడ్లు, జీపీ భవనాలు నిర్మించారో సీఎం చెప్పాలని నిలదీశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తున్నా.. ఇప్పటికీ ప్రజలు రోడ్లు అడుగుతున్నారంటే సీఎం కేసీఆర్ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిన రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కల్వకుంట్ల పాలన పోవాలంటే బీజేపీని గెలిపించండి

రాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాలన పోవాలంటే మునుగోడులో బీజేపీకి ఓటేయాలని మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఆనాడు రజాకార్లను తరిమికొట్టినట్లే ఇవాళ టీఆర్ఎస్ ను తరిమి కొట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి పథకాలతో అవినీతికి పాల్పడి కేసీఆర్ కుటుంబం కోట్లకు పడగలెత్తిందని ఆరోపించారు. అక్రమంగా సంపాదించుకున్న డబ్బుతోనే కేసీఆర్ సొంత విమానం కొంటున్నారని చెప్పారు. కోట్ల కొద్దీ డబ్బు పంపిణీ చేస్తూ టీఆర్ఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు డబ్బులిచ్చినా తీసుకోవాలని, ఓటు మాత్రం బీజేపీకే వేయాలని కోరారు. ప్రజల కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని, ఆయన్ని గెలిపించాలని మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కౌలు రైతులకు రైతు బంధు అమలు చేయాలి



రాహుల్ గాంధీ ఒక రాజకీయ నాయకుడే కాదు గొప్ప మానవతావాది అని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి రోజు వివిధ వర్గాల సమస్యలు తెలుసుకొని రాబోయే రోజుల్లో వాటి పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. రైతు స్వరాజ్య వేదిక ద్వారా రైతులను కలిసిన రాహుల్ గాంధీ..రేపు చేనేత, పోడు భూములను సేద్యం చేసుకుంటున్న వారి సమస్యలను తెలుసుకుంటారని చెప్పారు. తెలంగాణ లో 25లక్షల మంది రైతులకు అన్యాయం జరుగుతుందని..2011 కౌలు రైతుల చట్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకునే అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో 80శాతం మంది కౌలు రైతులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు పంటల బీమా ఇవ్వడం లేదన్నారు. పంట నష్టపరిహారం కింద వారికి ఎలాంటి సహాయం చేయడం లేదని చెప్పారు. పంటల బీమా లేని ఏకైక రాష్ట్రం తెలంగాణే అన్నారు. ధరణి పోర్టల్ అవకతవకలపై కాంగ్రెస్ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు.

**పంటకు కనీస మద్దతు ధర కల్పించాలి**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే వరంగల్ డిక్లరేషన్ ఉన్న అంశాలను కౌలు రైతులకు అమలు చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కి గౌడ్ తెలిపారు. పంట నష్టపోయి..అప్పులు తీర్చలేక, పరిహారం అందక ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అన్నదాతలు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు.

**కౌలు రైతులకు రైతు బంధు అమలు చేయాలి**

తెలంగాణలో భారత్ జోడో యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. రైతులతో,రైతు సంఘాల ప్రతినిధులతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. రాష్ట్రంలో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జై రాం రమేష్,టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మధుయాష్కి గౌడ్, బలరాం నాయక్, అద్దంకి దయాకర్, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ నేతలెవరూ మీడియాతో మాట్లాడొద్దు

-మొదటి పేజి తరువాయి

పోలీసులకు సమాచారం ఇవ్వడం, పోలీసులు అక్కడికెళ్లి దాడులు చేయడం సంచలనంగా మారింది. ముగ్గురు మధ్యవర్తులు పట్టుబడ్డట్లు సైబరాబాద్? సీపీ స్టీఫెన్? రవీంద్ర తెలిపారు. ఇందులో ఇద్దరు స్వామీజీలు ఉన్నారు. ఆ ముగ్గురిని బీజేపీనే రంగంలోకి దింపి, తమ ఎమ్మెల్యేలను వంద కోట్లతో కొనేందుకు ప్రయత్నించిందని టీఆర్?ఎస్? ఆరోపిస్తుండగా... ఇదంతా ప్రగతిభవన్? డైరెక్షన్?లో టీఆర్?ఎస్? నడిపించిన నాటకమని బీజేపీ మండిపడింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో విచారణ చేపట్టాలని బీజేపీ నాయకులు ఇవాళ హైకోర్టు ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే పార్టీ నేతలెవరూ మీడియా ముందు మాట్లాడొద్దని మంత్రి కేటీఆర్ పార్టీ శ్రేణులకు కోరారు.

# మునుగోడు ప్రజల తీర్పు చరిత్రలో నిలిచిపోవాలి

-మొదటి పేజి తరువాయి

చెప్పారు. శాసనసభలో ప్రశ్నించే గొంతును లేకుండా చేయాలనే కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో దుర్మార్గమైన కేసీఆర్ పాలన పోతేనే ప్రజల బతుకులు బాగుపడతాయన్నారు. మునుగోడు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా తీర్పు ఇవ్వాలని కోరారు. ఇక్కడి ఓటర్ల తీర్పుతో తెలంగాణ రాత మారబోతోందని చెప్పారు. తనకు జ్వరం వచ్చి ట్రీట్మెంట్ చేయించుకుంటుంటే డ్రామా అని టీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడంపై రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తాను ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని..తన చివరి శ్వాస వరకు మునుగోడు ప్రజల కోసం పాటుపడతానని తెలిపారు. రూ.1000 కోట్ల తో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని కేంద్రం హామీ ఇచ్చిందని స్పష్టం చేశారు.

# నేడు యాదగిరి గుట్టకు బండి సంజయ్

-మొదటి పేజి తరువాయి

చేశారు. అదే విధంగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై విచారణ చేయాలంటూ బీజేపీ నేతలు ఇవాళ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ మాట్లాడారు.మొయినాబాద్ ఫాంహౌజ్ ఘటనకు సీఎం కేసీఆర్ ప్రధాన సూత్రధారి అని ఆరోపించారు. మునుగోడు ఎన్నికలో మునుగోడు బై పోల్ లో గెలిచేందుకు కేసీఆర్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రేపు తాను యాదగిరి గుట్టకు వెళ్తున్నానని, దమ్ముంటే అక్కడికి రావాలని కేసీఆర్ కు సవాలు విసిరారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తనకు సంబంధం లేదని కేసీఆర్ భావిస్తే గుట్టకు రావాలని, లేకుంటే ఈ ఘటనకు ఆయనను ప్రధాన సూత్రధారిగా భావించాల్సి ఉంటోందని స్పష్టం చేశారు.

# జవహర్ నగర్ మేయర్, డిప్యూటీ మేయర్ ఒంటెద్దు పోకడలు....

- పాలకమండలి సభను బహిష్కరించిన టిఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లు..
- అధికారులు తో కలిసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్న మేయర్, డిప్యూటీ మేయర్...

మేడ్చల్ / జవహర్ నగర్ (శుభ తెలంగాణ): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పాలకమండలి సభలో మేయర్ మేకల కావ్య డిప్యూటీ శ్రీనివాస్ గుప్తా మున్సిపల్ సిబ్బందినీ సొంత పనులకు వాడుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి అభివృద్ధి విషయంలో వివిధ డివిజన్లకు చెందిన 20 మంది కార్పొరేటర్లు నిధుల మంజూరు విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని నిధులు కేటాయించకుండా బలవంతంగా సంతకాలు సేకరిస్తున్నారని 20 మంది కార్పొరేటర్లు పాలకమండలి సమావేశాన్ని బహిష్కరించారు మేయర్ డిప్యూటీ మేయర్ అధికారులు కలిసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డట్టు కార్పొరేటర్లు ఆరోపించారు ప్రతి ఒక్క డివిజన్ కి లక్షలాది రూపాయలు మంజూరైనట్టు నకిలీ పత్రాలు చూపించడం ఆశ్చర్యకరం అని ఆవేదన వ్యక్తం చేశారు

# మునుగోడు గెలుపే! తెలంగాణ జన సమితి లక్ష్యం

- మునుగోడు విస్తృత పర్యటనలో భాగంగా తెలంగాణ జన సమితి ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ గుగులోతు భద్రు నాయక్.
- వీధి వీధి గడపగడపల ప్రచారంలో ప్రొఫెసర్ కోదండరాం, బద్రు నాయక్.






ఇల్లందు: మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా తెలంగాణ జన సమితి అధ్యక్షుడైన ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు మునుగోడునియోజకవర్గంలో తెలంగాణ జన సమితి పార్టీ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారంలో తెలంగాణ జన సమితి ఇలందు నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోత్ బద్రు నాయక్ పాల్గొనడం జరిగింది. మునుగోడు నియోజకవర్గ ం చౌటుప్పల్ మండలంలో బద్రు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం అస్తిత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మునుగోడు నియోజకవర్గ ప్రజలు తెలంగాణ జన సమితి అభ్యర్థి పల్లె వినయ్ కుమార్ గౌడ్ నీ గెలిపించవలసిందిగా వీధి వీధి గడప గడపల విస్తృత ప్రచారం కొన సాగించారు. ఈ తెలంగాణను ప్రజలు ప్రాణ త్యాగాలతో, కొట్లాటలతో సాధించుకున్న గడ్డపై వ్యాపార అవసరాలు తీర్చుకోవడానికి మాత్రమే ఈ మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందని ఎద్దవ చేస్తూ, ఈ ఎన్నిక ఇప్పుడు బిజెపి, టీఆర్ఎస్ పార్టీల నడుమ ఆదిపత్య పోరుగా మారిందని తెలియజేస్తూ, ఇటువంటి ఉప ఎన్నికలు మన ఊరును బాగు చేయడానికి కాని మనకు బతుకు తెరువును చూపడానికి కాని రాలేదని కేవలం సొంత స్వలాభాల కోసంమాత్రమే వచ్చిందంటూ ప్రజలకు తెలియజేశారు. ఇటువంటి రాజకీయ నాయకులు మీయొక్క ఓట్లను బేరం కుదుర్చుకున్న కారణంగానే ఎన్నిక జరుగుతుందని తెలిపారు. వీటన్నిటిని ప్రజలు గమనించి ప్రజలకు సేవ చేసేటువంటి సామర్థ్యం ఉన్నఅభ్యర్థి పల్లె వినయ్ కుమార్ గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఎన్నిక



సూర్యాపేట పట్టణానికి చెందిన ముఫ్తీ అసర్ర్ నోమని ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు .ఈ సంధర్భంగా అవాజ్ జిల్లా కమిటీ తరపున, ముఫ్తీ అసర్ర్ నోమని గారిని ఆవాజ్ జిల్లా కమిటీ సన్మానించింది . ఈ కార్యక్రమం లో అవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొట్టమొదటిసారిగా జిల్లా కేంద్రంలో ఇస్లామిక్ ఎగ్జిబిషన్ జరపడం చాలా సంతోషించాల్సిన విషయమని దీన్ ఇస్లాం ధర్మాన్ని , తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ లోని మదర్సా ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ ఎన్నికైన ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు ముఫ్తీ అసర్ర్ నోమని గారు అన్ని సంఘాలను కలుపుకొని ముందుకు నడవాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ షాకీర్ హుస్సేనీ, మౌలానా సుమమ, ముఫ్తీ ఒసామా, జిల్లా అధ్యక్షులు షేక్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచారామాలకు కనిగిరి డిపో నుండి ప్రత్యేక బస్సులు.

- డిపో మేనేజర్ పి.శ్రీమన్నారాయణ



కార్తీకమాసం సందర్భంగా శబరిమల, పంచారామం క్షేత్రాలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కనిగిరి డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు కనిగిరి డిపో మేనేజర్ పి.శ్రీమన్నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచరామాలైన అమరావతి, భీమవరం,పాలకొల్లు,ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను భక్తులు ఒకే రోజు దర్శించుకోవచ్చునని ఈ నెలలో పంచారామాలకు ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని అన్నారు.ఇందులో సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్,ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉంటాయని సూపర్ లగ్జరీ బస్సులో పెద్దలకు 1800 పిల్లలకు 900 అల్ట్రా డీలక్స్ లో పెద్దలకు 1700 పిల్లలకు 850 ఎక్స్ప్రెస్ లో పెద్దలకు 1300 పిల్లలకు 650 రూపాయలు చార్జీలు ఉంటాయని అన్నారు. ఈ కార్తిక మాసంలో ప్రతీ ఆదివారం సాయంత్రం కనిగిరి డిపో నుండి బస్సులు బయలుదేరి సోమవారం ఐదు పుణ్యక్షేత్రాలను దర్శించుకున్న తరువాత మంగళవారం ఉదయం కనిగిరి చేరుకుంటాయి.శబరిమలకు వెళ్లే భక్తులు,అయ్యప్ప మాలధారుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే భక్తుల కోరిక మేరకు ప్రతి సోమవారము భైరవకోనకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తుల సౌకర్యార్థం శైవ పుణ్యక్షేత్రాలకు అద్దె కు బస్సులు ఇవ్వబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని కనిగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.మరింత సమాచారం కోసం డిపో మేనేజర్ 9959225701 అసిస్టెంట్ మేనేజర్ 7382888690 నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించవలెనని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ రమణమ్మ, అధికారిక సిబ్బంది పాల్గొన్నారు.

# మచ్చర్ల లో యూనియన్ బ్యాంకు వారి కృషి పాఠశాల కార్యక్రమం.





మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ కృషి పాఠశాల అనే కార్యక్రమం చేపట్టి ఊరు ఊరు తిరుగుతూ గడపగడపకి ప్రజలందరికీ యూనియన్ బ్యాంకు సేవలు, మహిళలకు వ్యాపారులకు,రైతులకు,డ్వాక్రా గ్రూపు వారందరికీ యూనియన్ బ్యాంక్ ఇచ్చే లోన్లు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ గూడూరు మండల కేంద్రంలో ఉన్న యూనియన్ బ్యాంకు సేవలు అందరికీ అందుబాటులో ఉంటాయని బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ తెలియజేశారు. అదేవిధంగా బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ కూడా ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన కొనియాడుతూ ప్రజల బాగోగులు కొరకు బ్యాంకు ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో పథకాలను తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం సర్పంచ్ మని చందన సంపత్ రావులు మేనేజర్ బన్సీలాల్ ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పునేం. మనిచందన వీరస్వామి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ రావు, ప్రజా ప్రతినిధులు యూనియన్ బ్యాంకు సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాహితి నా ఆరాధ్య దేవత?



గుండెపుడి చైతన్య శర్మ కవిత్వం, మొదటి సారి "సాహితి"తో ఫోన్ మాట్లాడినప్పుడు సముద్రంలో అలలు విచుతునట్లు కనిపించాయి
ఆ ఆలలు అవిరిగా మరి నింగికి ఎగిసాయి,
కానీ వర్షం రూపంలో నెల మీద పడి ఆ పచ్చని చెట్ల గా మరి గాలి విస్తుంటే నాహృదయం సత్తభించి పోయింది,
నా సంతోషం ని ప్రేమ కోరిందిని చిరునవ్వు చూస్తుంటే సముద్ర కేరటలు, ఎగిసిపడుతుంటే ఆ సముద్రపు అలలు సాహితి సౌందర్యన్ని చూపిస్తున్నాయి,ని మాటలు నవ్వుల పువ్వుల వాలే వినిపిస్తువుంటే వెన్నెలో చందమామ మాట్లాడుతూనట్లు గా కనిపించింది,సాహితి సౌందర్యంతో వచ్చే కాంతి ప్రపంచానికి వెలుగు నిస్తున్నాయి ఆ ప్రపంచంలో నేను ఒకడినై సాహితి రూపంలో ఉండే గుణాన్ని చూస్తున్నాను,పచ్చని పైరు వలె తన రూపం గాలిలో ఎగిసిపడుతువుంటే సూర్యరశ్మి ప్రపంచన్నికి సిరులను కురిపించింది,సాహితి అందం విజృంభిస్తుంటే ఆకాండ దీపాల వెలుగులో వచ్చే కాంతి ప్రపంచనికి నన్ను పరిచయం చేసింది,నా ఆరాధ్య దేవత సాహితికి నేను ఇచ్చే నా చిరు కనుకగుక్క సాగరాన్ని వడగట్టి మంచి నీరు గా మారుస్తున్న కవిత్వం అంటే నాకు చాలా ఇష్టం .గుండెపుడి చైతన్య శర్మ
ఫోన్ నెంబర్ 9603871143

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం తధ్యం.




గూడూరు బీజేపీ రాష్ట్ర నాయకుడు గిరిజన తెలంగాణ మోర్చా అధ్యక్షులు జాటోత్.హుస్సేన్ నాయక్ మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో మర్రిగూడ మండల రాజు పేట తండాలో ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం తధ్యమని ప్రజలందరూ రాజగోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తారని మునుగోడులో బిజెపి జెండా ఎగరబోతుందని ఆయన అన్నారు.మునుగోడు ప్రజలంతా రాజగోపాల్ రెడ్డి విజయం కోసం ఎదురుచూస్తున్నారని ప్రచారంలో ప్రజలకు, తెలియజేశారు బిజెపి ప్రచారంలో ప్రజలందరూ బిజెపికి సానుకూలంగా స్పందిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు ప్రజలు కూడా మునుగోలు బిజెపి పాలన రావాలని ప్రజలు కూడా ఆనందంతో ఉన్నారని, ఇంటింట ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఇంచార్జి కృష్ణవేణి గారు,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి వినోద్ రాథోడ్ మరియు గిరిజన మోర్చా బృందం తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ పార్టీనాయకులు




జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో బీజేపీ చిల్లర రాజకీయాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టిన... బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిజెపి ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేసిన .... బి ఆర్ ఎస్ పార్టీనాయకులు తెలంగాణ ప్రజల నమ్మకంమైన కేసిఆర్ దండునీ ఎదురించే ధైర్యం లేక బిజెపి పార్టీ అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు కుట్ర చేయడాన్ని నిరసిస్తూ కొడకండ్ల మండల కెద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ గారి ఆధ్వర్యలో కొడకండ్ల మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం చౌరస్తా లో రాస్తారోకో చేసి, బిజెపి ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధారవత్ జ్యోతి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరములు,వివిధ మండల గ్రామాల అనుబంధం కమిటి ల అధ్యక్షులు, సభ్యులు వివిధ గ్రామాల సర్పంచ్ లు గ్రామపార్టీ అధ్యక్షులు పార్టీ ప్రజప్రతినిధులు,తెరాస పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరాల మండలం కేంద్రంలో బీజేపీ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం



తుంగతుర్తి శాసనసభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం తెరాస పార్టీ ఎమ్మెల్యే లను వందల కోట్ల రూపాయలతో కొనుగోలు చేయుటకు ప్రయత్నించిన బీజేపీ పార్టీ కుట్రకు నిరసనగా మద్దిరాల మండల కేంద్రంలో తెరాస పార్టీ శ్రేణులు బీజేపీ పార్టీ దిష్టిబొమ్మను తగలపెట్టి, నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ దుగ్యాల రవిందర్ రావు, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ ఆకుల ఉప్పలయ్య, తెరాస జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, కన్న వీరన్న గౌడ్. కోడి శ్రీను మరియు సర్పంచ్ లు దామర్ల వెంకన్న, వెలుగు వెంకన్న, సురారపు గౌతమి రాజు, జలెందర్, అక్కిరెడ్డి ఉపేందర్ రెడ్డి,వీరన్న, ఎంపీటీసీ సుంచు అవిలయ్య, మల్లాల నర్సయ్య, వల్లపు రమేష్,వడ్డాణం మధుసూదన్, రేసు వెంకన్న, మారెల్లి యాకయ్య,దగ్గుల వెంకన్న, జ్ఞానసుందర్, గోల్కొండ మల్లష్, రవి, రాంపాక నాగరాజు, మురళి, పరమేష్, బాబురావు, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు ఆనంద భాస్కర్



జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు ఆనంద భాస్కర్ ఇంతకాలం బిజెపి పార్టీ సీనియర్ నాయకుడైన ఆనంద భాస్కర్ బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం అందరికీ ఆశ్చర్యకరంగా మారింది,బిఆర్ఎస్ పార్టీలో చేసిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి వరంగల్ జిల్లా డి సి సి బి వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, దీకొండ వెంకటేశ్వర్లు, గాంధీ నాయక్, పసునూరి మధుసూదన్, మేటి సోమవారములు, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్, మొహమ్మద్ షన్న, తదితరులు పాల్గొన్నారు,

# వేంగంపేటలో క్రీడా సామగ్రి పంపిణీ.

● అందజేసిన ఎస్సైలు సతీష్, దిలీప్.



ఈరోజు వేంగంపేట గ్రామంలోని యువతి యువకులందరికీ శారీరకంగా మానసికంగా దృఢత్వాన్ని అందించే దిశగా రాబోయే కాంపిటీటివ్ యుగాన్ని ఎదుర్కొనేందుకు దీటుగా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తూ గ్రామంలోని యువతి యువకులందరికీ క్రీడా సామాగ్రి వాలీబాల్, ఫుట్బాల్ , బాస్కెట్బాల్, షటిల్, బాల్ బ్యాడ్మింటన్ , క్యారం బోర్డ్, రింగ్స్, స్కిప్పింగ్స్ , డంబెల్స్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గూడూరు ఎస్సైలు బోలగాని సతీష్ గౌడ్, మరియు దిలీప్ చేతుల మీదుగా యువకులకు అందజేశారు. ఎస్సై సతీష్ మాట్లాడుతూ గ్రామ యువత నిరంతరం కృషి పట్టుదలతో చదువుతో పాటు గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని చేరే దిశగా నిరంతరం శ్రమించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ చెడు వ్యసనాలకు లోను కాకుండా సన్మార్గంలో ప్రయాణం చేయాలని భవిష్యత్తులో ఉన్నత, గౌరవప్రదమైన స్థానాలను అధిరోహించాలని తల్లిదండ్రులకి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని చెబుతూ భవిష్యత్తు పునాదులు ఏర్పాటు చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీ కుందూరు శోభన్ రెడ్డి, సర్పంచ్ కట్ల.భవాని విష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని.దుర్గయ్య,వార్డు సభ్యులు సాయిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు సూర్యనారాయణ, కట్ల వెంకటరెడ్డి,లింగయ్య,వెంకన్న, యాదగిరి, రాజాలు, యాకస్వామి, జవహర్ గ్రామ యువతి యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మహారాష్ట్ర కాదు, రణ తెలంగాణ

● బీజేపీ నీచ రాజకీయాలకు ఇది పరాకాష్ట
● కెసిఆర్ ను నేరుగా ఢీ కొనే ధైర్యం లేదు
● తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్



టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోళ్ళ పర్వంలోకి స్వామిజీలను దింపడం సిగ్గు చేటని, ఇది బీజేపీ నీచ రాజకీయాలకు పరాకాష్ట అని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం మండలం లో గురువారం న్యూస్ ఇండియా దిన ప్రతినిధి తో ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాట్లాడుతూ...ఎన్నో ప్రలోభాలు పెట్టి టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ చేసిన కుట్రలను తెలంగాణ పోలీసులు బట్టబయలు చేశారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ను గెలిపించి బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించి తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని నిరూపించాలన్నారు. హిందుత్వ పేరుతో హిందూ మత గౌరవాలను, విశ్వాసాలను బీజేపీ మట్టగలిపే ప్రయత్నాలు చేస్తుందిని దీన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సీయం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సమాజం వాటిని తిప్పికొడుతుందని వెల్లడించారు. 14 ఏండ్ల సుధీర్ఘ పోరాటం తర్వాత స్వరాష్ట్రంలో సీయం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల మనసును గెలుచుకున్నారని, మిగితా రాష్ట్రాల్లో మాదిరిగా ఇక్కడ బీజేపీ ఆకర్ష్ పని చేయదని, రానున్న రోజుల్లో కమలం పువ్వు వాడిపోవటం ఖాయమని జోస్యం చెప్పారు.

# మోడి దిష్టి బొమ్మను దగ్ధం చేసిన కొంపల్లి మున్సిపాలిటీ చెర్మన్ సన్న శ్రీశైలం యాదవ్

● BJP కుతంత్రానికి నిరసనగా కొంపల్లి మున్సిపాలిటీ లో మోదీ దిష్టిబొమ్మ దహనం



ఉద్యమించి సాధించుకున్న తెలంగాణా లో స్వరాష్ట్ర నాయకుల పరిపాలనను ఓర్వలేక ఢిల్లీ ప్రభుత్వం, TRS ప్రభుత్వ ఎమ్మెల్యే ల కొనుగోలు యత్నించినందుకు నిరసనగా గురువారం నాడు కొంపల్లి మున్సిపాలిటీ లో చెర్మన్ సన్న శ్రీశైలం యాదవ్. మున్సిపాలీటి తెరాస పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రభాకార్ రెడ్డి.మరియు TRS నాయకులు మోదీ దిష్టిబొమ్మను దహనం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకులు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ బంగారు తెలంగాణ గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో BJP కేంద్ర ప్రభుత్వం ఓర్వలేక దిగజారుడు తనంతో TRS ప్రభుత్వాన్ని కులదొయాలన్న కుటిల నీతిని తెలంగాణ సమాజం సహించబోదని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ సమాజం మొత్తం ఎల్లప్పుడూ తోడుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు రవిందర్ యాదవ్.సన్న రవి యాదవ్.నరహారి.మురళి యాదవ్. TRS నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోండి - జిల్లా ఎస్పీ





● శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించవద్దు
● నెలవారీ నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో - ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం: గురువారము నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ పోలీస్ అధికారులతో నెలవారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రౌడీ షీటర్లు,పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ మరలా ఏదైనా నేరానికి పాల్పడితే వారిపై పీడీయాక్టు లను నమోదు చేయాలని సూచించారు. మట్కా,పేకాట,క్రికెట్ బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అయన కోరారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుని అవసరమైతే పీడీయాక్టులు నమోదు చేయాలని తెలిపారు. నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను సీజ్ చేయాలని మరియు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా సమగ్ర నేర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, సైబర్ నేరాలపై జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని, ఉద్యోగాల పేరుతో యువత మోసపోకుండా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి,ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ వెంకటేశ్వర బాబు,ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, డీసీఆర్బీ సిఐ ఉపేందర్ మరియు సిఐలు,ఎస్సైలు,ఇతర సిబ్బంది పాల్గోన్నారు.

# ఇర్పా కనకమ్మ మృతికి ఆజాద్ బాధ్యత వహించాలి: అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్



భద్రాద్రి కొత్తగూడెం: కుర్ణపల్లి గ్రామానికి చెందిన ఇర్పా కనకమ్మ (30) ఈ నెల 24వ తేదీ రాత్రి తన ఇంటిలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిందని.ఈమె భర్త అమాయకుడైన ఇర్పా రాముదుని మావోయిస్ట్ పార్టీ నాయకులు పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో ఈ సంవత్సరం ఆగస్టు నెల 30వ తేదీన అర్ధరాత్రి ఇంటి నుండి అతన్ని బలవంతంగా బయటకు తీసుకువెళ్ళి మావోయిస్ట్ నాయకుడు ఆజాద్ ఆదేశాలతో కిరాతకంగా హత్య చేసారని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ తేలిపారు. అన్యాయంగా అత్యంత క్రూరంగా అమాయకుడైన తన భర్తను పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ హత్య చేయడం భరించలేని కనకమ్మ అప్పటి నుండి తీవ్ర మనస్తాపం చెంది,24వ తేదీ రాత్రి తన ఇంట్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిందని. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ చేత హత్య చేయబడిన కుర్నపల్లి ఉప సర్పంచ్ ఇర్పా రాముడు మరియు అతని భార్య కనకమ్మ మరణాలకు ఆజాద్ బాధ్యత వహించాలని. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు మూర్ఖత్వపు సిద్ధాంతాలతో అమాయకపు ఆదివాసీ గిరిజనుల ప్రాణాలను తీస్తున్నారని. ఆదివాసి ప్రజలారా ఇప్పటికైనా మావోయిస్టుల దుశ్చర్యలను గ్రహించలని అయన కోరరు. కొత్తపల్లికి చెందిన జాడి బసంత్ వసంత్ ను కూడా పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో హత్య చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలే తిరగబడి మావోయిస్టులకు బుద్ధి చెప్పాలని. వీరిలా అమాయక గిరిజనులు చాలామంది మావోయిస్ట్ పార్టీ చేతిలో ప్రాణాలు కోల్పోవడమే కాకుండా చిత్రహింసలకు గురౌతున్నారని అయన అభిప్రాయపడ్డాడు. ప్రజలు నిషేధిత సీపీఐ మావోయిస్ట్ పార్టీ మూర?పు చర్యలను గమనించి వారికి సహకరించకూడదని విజ్ఞప్తి చేసారు.

# ట్రస్మా సర్వసభ్య సమావేశం




నల్గొండ జిల్లా ఉమ్మడి ట్రస్మా సర్వసభ్య సమావేశం చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో గురువారం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రణాళికా సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ లు హాజరయ్యారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు టీచర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను అన్నారు. కార్పొరేట్ వ్యవస్థ ప్రైవేట్ టీచర్ల గౌరవాన్ని లేకుండా నాశనం చేస్తుంది అని అన్నారు. ప్రభుత్వం మార్చి నెల నుండి ప్రారంభించబోయే కాళీ జాగా ఉంటే మూడు లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టించే పథకంలో ప్రైవేటు టీచర్లకు కచ్చితంగా అవకాశం కల్పిస్తామని అన్నారు. మునుగోడు ప్రాంతంలో ఫ్లోరోసిస్ని తరిమికొట్టింది కేసీఆర్ గారే అని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఈ జిల్లాలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏ ఒక్క ఫ్లోరైడ్ కేసు నమోదు కాలేదు. ప్రైవేట్ టీచర్లకు హెల్త్ కార్డు ఇన్సూరెన్స్ కూడా వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు. ప్రణాళిక సంఘం అధ్యక్షులు బోయినపల్లి వినోద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని చంద్రబాబు హేళన చేశాడు కేసీఆర్ ఉద్యమాన్ని అని చంద్రబాబు అన్నాడు అని అన్నారు .కేసీఆర్ తెలంగాణలో నిధులు నియామకాలు రావడం లేదు అని ఉద్యమం చేశాడు అని అన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా నాయకులు యాదాద్రి జిల్లా అధ్యక్షుడు అచ్చయ్య గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ ,యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, ట్రెజరర్ జయలక్ష్మి, రాము, గౌరవాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్, బలి చక్రా రెడ్డి , వెంకటేష్, సయ్యద్, రామ్ రెడ్డి,గరిశె వెంకటేష్, దోర్నాల శివ లు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ అవార్డు పత్రాల ను పరిశీలించిన ఎంపీడీవో



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ అవార్డు పత్రాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చివరిసారిగా జాతీయ పంచాయతీ అవార్డు పత్రాల పరిశీలన చేయడం జరిగిందని అనంతరం ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో ఎంపీఓ బ్రహ్మం గ్రామపంచాయతీ కార్యదర్శి కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# యాచారం మండల కేంద్రం లో కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం

● ఎన్ని కుట్రలు చేసినా మునుగోడులో బిజెపి గెలుపు ఖాయం
● ఖబర్దార్ కెసిఆర్! ఖబర్దార్ ముఖ్యమంత్రి!



నిన్న మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ లో బిజెపి నాయకులు, తెరాస ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేస్తూ 100కోట్ల రూపాయలతో పట్టుబడినట్టు టీవీ లల్లో, సోషల్ మీడియా లో వచ్చినట్టు మీకు అందరికి తెలిసిన విషయమే, కానీ ఇదంతా మునుగోడు ఉప ఎన్నికలలో గెలవడానికి కెసిఆర్ కొడుకు కేటీఆర్ ఆడిన డ్రామాగా రుజువు అయింది. ఈ విషయం పై మన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు గురువారం యాచారం మండల కేంద్రం లో కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం అనంతరం బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ...కెసిఆర్ నివ్వు ని కుటుంబ ఎన్ని జిమ్మిక్కులు చేసిన రేపు మునుగోడు లో 2023 లో తెలంగాణా లో వచ్చేది బిజెపినని, అ నలుగురు బట్టే బజ్ గాళ్ళను బిజెపి కొంటుందా? ఒక్క రూపాయి కైనా ఎవడైనా కొంటాడా వాళ్ళను

ఖబర్ధార్ కెసిఆర్! ఖబర్ధార్ ముఖ్యమంత్రి! మునుగోడు ఎన్నికలని అన్ని కులసంఘాలతో మీటింగ్ లు పెట్టి వాళ్లకు అట్టపెట్టాలలో భోజనం పెడుతూ అవమానం చేస్తూ నిన్న నివ్వు జరిపిన కుల సంఘాల మీటింగ్ కు వచ్చి వెళ్లిపోయే క్రమంలో ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు చనిపోయారు ఇంకొకరు ఇంకో పరిస్థితి విషమంగా ఉంది అంతే కాకుండా విద్యార్థులకు బస్సులు లేకుండా అన్ని బస్సులను ని మీటింగ్ లకు వాడుకుంటున్నావ్ ఇదేనా ఇంతమంది ప్రాణాలు ఇచ్చి సాధించిన తెలంగాణా అని అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్సి మోర్చా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి నాగానీ యాదయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల శాంతి కుమార్, ఉపాధ్యక్షులు పత్తి రాజు, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు గడ్డం దయాకర్, ఎస్సి మోర్చా ఉపాధ్యక్షులు శశిధర్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శులు నాగరాజు, శ్రీనాథ్ బిజెపి సీనియర్ నాయకులు నారిమళ్ళ రమేష్, విక్రమ్, వంగూరి జంగయ్య యాదవ్, గుర్రం మహేందర్ రెడ్డి, శెట్టి పల్లి శివ, మరోజు నర్సింహా చారి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**జన్మదిన శుభాకాంక్షలు యశ్వంత్ అన్న....**

ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న మీ కుటుంబ సభ్యులు చెల్లెలు మీదిలాష, విధుల, తోషిత, తమ్ముళ్లు సాయికిరణ్, నాని

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com